

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 18 జూన్ 2024 9 పేజీలు


# ఘనంగా బక్రీద్ వేడుకలు





సూర్య కరీంనగర్ ప్రతినిధి

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లింల మత గురువు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సోదర భావాన్ని, సేవాభావాన్ని కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు తోటి వారికి సాయం అందిస్తూ సేవ నిరతిని చాటాలని ఆయన సూచించారు.అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేస్తూ, బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







## కూతురిని కాపాడబోయి
# నీట మునిగి తండ్రి మృతి
### - లోయర్ మానేరు డ్యామ్ వద్ద ఘటన

సూర్య తిమ్మాపూర్

కూతురిని కాపాడబోయి ప్రమాదవశాత్తు నీట మునిగి తండ్రి మృతి చెందిన ఘటన కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోయర్ మానేరు డ్యామ్ లోని కాకతీయ గేట్ల వద్ద సోమవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే కరీంనగర్ పట్టణంలోని రాంనగర్ లో నివాసం ఉంటున్న బంగారి విజయ్(47) అనే వ్యక్తి కుటుంబంతో సోమవారం మధ్యాహ్నం ఫోటోలు దిగడానికి డ్యాం వద్ద విజయ్ కూతురు సాయి నిత్య, కుమారుడు విక్రాంత్ తో కలిసి ఫోటోలు దిగుతుండగా ప్రమాదవశాత్తు కూతురు నీళ్లలో పడిపోయింది. కూతురిని (మిగతా 2లో)



ఫైల్ ఫోటో..



## సింగరేణి ఐటీ విభాగానికి
# జాతీయ స్థాయి అవార్డు

- ఎక్స్ ప్రెస్ కంప్యూటర్ వారిచే బహూకరణ
- సింగరేణి సిఅండ్ఎండి నూనావత్ బలరాం అభినందనలు

2 లో

సూర్య, సెంటినరీ కాలనీ



# జగిత్యాల ఎస్పీగా అశోక్ కుమార్

సూర్య జగిత్యాల

జగిత్యాల జిల్లా ఎస్పీగా అశోక్ కుమార్ ను నియమిస్తూ సిఎస్ శాంతి కుమారి సోమ వారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ప్రస్తుతం మంచిర్యాల జిల్లా రామగుండం డిసిపిగా పని చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 28 మంది ఎస్పీ లను బదిలీ చేయగా జగిత్యాల ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ను సూర్యాపేట జిల్లా ఎస్పీ గా బదిలీ చేసి ఆయన స్థానంలో 2019 ఐ పి ఎస్ బ్యాచ్ కు చెందిన అశోక్ కుమార్‌ను జగిత్యాల ఎస్పీ గా బదిలీ చేశారు.



# బిసిలను ఓటు బ్యాంకుగా చూసే వారికి బుద్ధి చెబుదాం

**– బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్**

**సూర్య, హుజురాబాద్**



ఇంత కాలం రాజకీయ పార్టీలన్నీ బీసీలను రాజ్యాధికారం దిశగా కాకుండా ఓటు బ్యాంకు గా మాత్రమే పరిగణించాయని, అలాంటి వారికి బుద్ధి చెబుదామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కని సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎంపికైన సంజయ్ కుమార్ కు సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన కాలం నుండి బీసీలకు రాజకీయ అవకాశాలు లభించ లేదని అన్నారు. దీనికి కారణం బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉండడమేనని అన్నారు. మారుతున్న కాలంలో బీసీలలో కూడా చైతన్యం వచ్చిందని, అందువల్ల బీసీలంతా ఐక్యమై రాబోయే కాలంలో రాజకీయ అవకాశాలు బిక్షగా కాకుండా హక్కు గా సాధించాలని అన్నారు. ఈ హక్కుల సాధన కోసం ఎంతటి పోరాటానికైన సిద్ధమేనని, గత 77 సంవత్సరాల నుండి బీసీలకు సరియైన గుర్తింపు, రాజ్యాధికారం దక్కడం లేదని ఆయన అన్నారు. ఇక నుండి గ్రామ గ్రామాన బీసీలను కలుస్తూ సంఘటిత పరుస్తూ బీసీలను రాజ్యాధికార దిశగా కార్యముకులను చేయడమే తన ముందున్న ప్రధాన కర్తవ్యమని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇక ముందు బీసీలకు ఎలాంటి సమస్యలున్న బీసీలను సంఘటితం చేస్తూ బీసీల పక్షాన పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజకీయ పోరాట సమితి నాయకులు చిలకమారి శ్రీనివాస్, కార్యదర్శి కూరపాటి రామచంద్రం, మండల ప్రధాన కార్యదర్శి కోమటి శ్రీనివాస్, పంజాల తిరుపతి గౌడ్, వడ్డేపల్లి రాజగోపాల్, బోయినపల్లి సాయిచంద్, సంగెం సత్యనారాయణ , శ్రావణ్, సాయి, వీరబోయిన వేణు, న్యాలి కుమార్, పల్లెబోయిన రాజు కుమార్, రాజకోమురయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పండుగ వేడుకలు సోమవారం హుజురాబాద్‌లో ఘనంగా జరిగాయి. బక్రీద్ పండుగ సందర్భంగా హుజురాబాద్ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఈద్గాలో ముస్లింలు పండుగ నిర్వహించుకోవడానికి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు జరిగాయి. ఖు రాన్ లోని పలు అంశాలను వివరించారు. త్యాగా నికి మరో పేరు బక్రీద్ పండుగ అని తెలిపారు. జామా మసీద్ అధ్యక్షుడు సలీం, ఎండి. ముజాహిద్ హుస్సేన్, జలాలోద్దీన్ అక్బర్, రఫీ, మస్తాన్, ఎండి. మక్బుల్ హుస్సేన్, కరీం, ఎండి. ఇమ్రాన్, ఆలీం, ఖాలీద్ హుస్సేన్, అప్సర్, హర్షద్, జలీల్, సలీం, తౌసిఫ్, రియాజ్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

**– బక్రీద్ వేడుకల్లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.....**

హుజురాబాద్ పట్టణంలోని ఈద్గా మైదానంలో సోమవారం జరిగిన బక్రీద్ పండుగ వేడుకల్లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు ఆయన బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగానికి మారుపేరుగా బక్రీద్ పండుగ జరుపుకుంటా రని, పండుగ రోజు ముస్లింలు ధనవంతులు కుర్బానీ ఇవ్వడం ఆనవాయితీ అని అన్నారు. ఈ పర్వదినం ముస్లింలు ఒక సంతోషంగా జరుపుకో వాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వెంట రాజేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే సత్యనారాయణ

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండ లం మహాత్మా నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రజా భవన్‌లో సోమవారం మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి గొర్రె అంజన్ కి NIT Calicut కాలేజీ కేరళలో రెండో సంవత్సరం చదువుతున్నాడు పరీక్షలకు ఫీజు కట్టే ఆర్థిక స్థోమత లేకపోవడంతో మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ ను సంప్రదించగా వెంటనే యాభై వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి చదువు పూర్తి అయ్యే వరకు అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా కల్పించి బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణ రెడ్డి , యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్, పసుల వెంకటి, కోండల్ రావు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరేండ్ల చిన్నారిని హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**– బీసీ సంక్షేమ సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు స్వరూప**

**సూర్య, చొప్పదండి**



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో వలస కార్మికుల దంపతుల కూతురు ఆరేండ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడి, హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూపా శ్యాంకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇక ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా చిన్నారులపై, మహిళలపై ఇలాంటి అఘాయిత్యాలు రోజుకి ఎక్కడో చోట జరుగుతూనే ఉన్నాయి అన్నారు. కామంతో కళ్లు మూసుకుపోయి వయసుతో సంబంధం లేకుండా అత్యాచారాలకు పాల్పడడమే కాకుండా హత్య చేయడం అత్యంత బాధాకరమని చిన్న పిల్లలపై ఇలా చేసేవారిని ఉరితీయాలని అప్పుడే తప్పు చేయాలకునే వానికి భయం ఉంటుందన్నారు.ఇలాంటి సంఘటనలు జరగకుండా తల్లిదండ్రులు కూడా జాగ్రత్త వహించాలని,ఆచిన్నారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, చిన్నారి కుటుంబానికి బీసీ సంక్షేమ మహిళా సంఘం పక్షాన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రం తో పాటు మండలంలోని చల్లూరు తదితర గ్రామాల్లో సోమవారం బక్రీద్ వేడుకలు ఘనంగా జరిగా యి. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో అమినోద్దీన్, మజార్, నసీరుద్దీన్, అలీమొద్దీన్, అబ్దుల్ హమీద్, నవాజుద్దీన్, జాఫర్, మతీన్, ఫసియొద్దీన్, నఖీయొద్దీన్, మోషీన్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బిజిగిరి షరీఫ్‌లో ఘనంగా ఈదుల్ జుహా(బక్రీద్) పండుగ వేడుకలు

**సూర్య, జమ్మికుంట రూరల్**



బిజిగిరి షరీఫ్ గ్రామంలో ముస్లిం సోదరులు సోమవారం భక్తిశ్రద్ధలతో ఈదుల్ జుహా పండుగ వేడుకలను జరుపుకున్నారు. ఈద్గాలో సాముహిక నమాజ్, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత గురువు మౌలానా నౌమన్ హష్మీ ఖురాన్ లోని సూక్తులను ప్రజలకు చదివి వినిపించారు. హజ్రత్ ఇబ్రహీం అలైహి సలాం, హజ్రత్ ఇస్మాయిల్ అలైహి సలాం లా త్యాగనిరతిని స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా ప్రతి ముస్లిం తన జీవిత కాలంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేసి కాబా గృహాన్ని దర్శించాలని, కుర్బానీ చేయాలని మౌలానా నౌమాన్ హష్మీ తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌపిక్ హుస్సేన్, కార్యదర్శి మొహమ్మద్ జమాల్ అష్రఫ్, సంయుక్త కార్యదర్శి నైముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ లోన్లు ఏమయ్యాయి

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట వినాయక గార్డెన్ లో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన పున్నం ప్రభాకర్ పై కౌశిక్ రెడ్డి విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు ఎమ్మెల్యే ఎలక్షన్ల ముందు కులవృత్తుల వారికి బీసీ లోన్లు లక్ష రూపాయల కోసమై కులం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకొని తాసిల్దారు ఆఫీస్ చుట్టూ తిరిగి వాళ్ల పనులు మానేసి బీసీ సర్టిఫికెట్ల కోసం తిరిగి తిరిగి రెండు మూడు వేల రూపాయల ఖర్చు పెట్టుకుని బీసీ సర్టిఫికేట్ తీసుకొని బీసీ లోన్ ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కౌశిక్ రెడ్డి ఎలక్షన్ ముందు అందరికీ బీసీ లోన్లు మంజూరు అయ్యాయి చెక్కులు వచ్చాయి నా వద్దే ఉన్నాయని కౌశిక్ రెడ్డి చెప్పడం జరిగింది. బీసీ లోన్లు ఎంతమందికి వచ్చాయి ఏ గ్రామానికి ఎన్ని చెక్కులు పంచారు చెప్పాలని బీసీ లోన్లు మొత్తం ఏం చేశారు బహిరంగపరచాలని కౌశిక్ రెడ్డి ని డిమాండ్ చేశారు హుజురాబాద్ నియోజకవర్గం లో బీసీ బిడ్డలందరూ ఏ గ్రామానికి ఎన్ని బీసీ లోను మంజూరు అయ్యాయో కౌశిక్ రెడ్డి ని అడగండి అని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పొనగంటి మల్లయ్య దేశిని కోటి మహేందర్ రాజేశ్వరరావు బొంగోని వీరన్న సుంకరి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ విజేతకి ఎమ్మెల్యే రూ. 15 వేల అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక లో క్రికెట్ టోర్నమెంట్ లో నిర్వహించగా ఆ పోటీలలో వీణవంక జట్టు విజేతగా నిలిచింది. కాగా విజేత కి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రూ. 15,000 బహుమతి గా వీణవంక ఎంపీపీ రేణుక తిరుపతి రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ కామిడి శ్రీనివాస్ రెడ్డి, వీణవంక ఉప సర్పంచ్ భానుచందర్, వీణవంక బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి మహేష్, సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా మహేషుని మల్లేశం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా మహేశుని మల్లేశం ప్రమాణం చేశారు. ఆదివారం రాత్రి లయన్స్ భవన్‌లో నూతన కార్యవర్గం ప్రమాణం చేశారు. కార్యదర్శి గా మామిడి రాజేష్ పవార్, కోశాధికారి గా తొడుపునూరి సత్యనారాయణ, మొదటి ఉపాధ్యక్షులు గా వల్లాల జగన్, మరియు ఎల్సిఐఎఫ్ క్లబ్ కో ఆర్డినేటర్ గా నలుమాచు సుధాకర్, క్లబ్ కమ్యునికేషన్ మార్కెటింగ్ చైర్మన్ గా సిరిపురం రాజు ,దూస రాము, క్లబ్ సర్వీస్ చైర్మన్ గా కొల్లూరి జితేందర్, క్లబ్ మెంబర్షిప్ చైర్మన్ గా పెద్ది లక్ష్మీ కాంతం, ఎల్సిఐఎఫ్ కో ఆర్డినేటర్ గా తొడుపునూరి లక్ష్మయ్య, ఐ బాల్ సర్వీస్ కో ఆర్డినేటర్ గా చింతల రవి, జాయింట్ సెక్రటరీ గా తాటి పెల్లి శివ కుమార్, క్లబ్ డైరెక్టర్స్ గా మోర భద్రేశం, కొల్లూరి ఆనందం,వల్లాల కృష్ణహరి, తాటికొండ శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ముఖ్య అతిథి లయన్ సింహరాజు కోదండరాం మాట్లాడుతూ చొప్పదండి లయన్స్ క్లబ్ అత్యుత్తమ సేవా కార్యక్రమాలు నిర్వహించి జిల్లా లోనే అత్యుత్తమ క్లబ్ గా గుర్తింపు పొందింది అని కొనియాడారు.

## షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి

**– సింగిల్ విండో చైర్మన్ కొండాల్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి షరతులు పెట్టకుండా ఆగస్టు 15 లోపు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని హుజురాబాద్ సింగిల్ విండో చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎడవెల్లి కొండల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాస్ బుక్, రేషన్ కార్డులు న్నవారి రుణాలనే మాఫీ చేయనున్నట్లు పలుచోట్ల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఇవ్వమని ప్రకటించడం జరిగిందన్నారు. ఆదాయపు పన్ను చెల్లించేవారు, ఉద్యోగులను మినహాయించనున్నట్లు పేర్కొంటుండడంతో కొందరు సన్న, చిన్న కారు రైతులు కూడా ఆదాయ పన్ను చెల్లించడం జరుగుతుందని, కొందరు రైతులకు రేషన్ కార్డు లేకుండా ఉన్నారని, వారికి రుణమాఫీ వర్తించకుండా పోతుందని బెంగ పడుతున్నారని అన్నారు. 2018 డిసెంబర్ 12 నుంచి తీసుకున్న రుణాలను మాఫీ చేస్తూనే తిరిగి కొత్త రుణాలను అందజేయాలని అన్నారు. 2 – 3 రోజుల్లో లబ్ధిదారుల జాబితా తయారు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుండగా రైతుల్లో ఆందోళన మొదలైందని అన్నారు. పలు రకాల కండిషన్ల పేరుతో రైతుల రుణమాఫీకి ఎగనామం పెడుతున్నారని అన్నారు.

## కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిబండిసంజయ్‌కి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

**సూర్య తిమ్మాపూర్**



కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని వారి కార్యాలయం లో మర్యాదపూ ర్వకంగా కలిసిన కరీంనగర్ పార్లమెంటరీ పరిధి బిజెపి నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు వారితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట రెడ్డి రంగు భాస్కరాచారి కాసింపేట ఎంపీటీసీ ఏలేటి స్వప్న చంద్ర రెడ్డి కరీంనగర్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి జిల్లా నాయకులు ముదిగంటి విద్యాసాగర్ రెడ్డి కొత్తకొండ వెంకట సాయి పారిపెల్లి రాజు మంత్రి కి శుభాకాంక్షలు తెలిపారు



సూర్య

www.suryaa.com

జగిత్యాల

మంగళవారం 18 జూన్ 2024 4


# మంత్రి పొన్నంను కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**

చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం సోమవారం రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హుస్నాబాద్ లోని తన క్యాంపాఫీస్ కార్యాలయం లొ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చొప్పదండి నియోజక వర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. నియోజక వర్గం లోని పలు ప్రజా సమస్యలపై అభివృద్ధి కార్యక్రమాల పై మంత్రి పొన్నం ప్రభాకర్ తొ చర్చించామని వారు సాను కూలంగా స్పందించారని చొప్పదండి నియోజక వర్గం అభివృద్ధి కి పూర్తి సహకారం అందిస్తామని చెప్పారని,భవిష్యత్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారం తొ చొప్పదండి నియోజక వర్గం ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ఈ కార్యక్రమం లో కొడిమ్యాల సి%శీ%గిల్ విండో చైర్మన్ మెన్నేని రాజనర్సింగా రావు, యువజన కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్, ఆకుల అజయ్,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి లో విద్యుత్ దరఖాస్తుల సమస్యలు పరిష్కరిస్తాం, ఎఈ

**సూర్య ఎండపల్లి**

మండలం లోని రాజారాంపల్లి సర్కిల్ పరిధిలో నీ విద్యుత్ సమస్యలపై నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి పరిష్కారం కోసం 10 దరఖాస్తులు రావడం జరిగిందని, అందులో 9 గృహ జ్యోతి, 1 ఏజీఎల్ దరఖాస్తులు వచ్చాయని ఏ ఈ. సమ్మ య్య తెలిపారు. ఈ కార్య క్రమంలో భాగంగా మాట్లాడుతు విద్యుత్ సమస్యలపై ,అలాగే ప్రతి రోజు కూడా విద్యుత్ వినియోగ దారులకు అందుబాటులో ఉంటామని ఏ సమస్యా ఉన్న మా దృష్టికి తేవాలని ఎ ఈ మాట్లాడారు.





## త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ

**సూర్య -కోరుట్ల**

త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని ముస్లిం మత పెద్దలు అన్నారు. సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా పట్టణంలోని అన్నమయ్య గుట్ట ప్రాంతంలో గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మత పెద్దలు, వక్తలు మాట్లాడుతూ త్యాగం దాన గుణాలకు ఇస్లాంలో ప్రత్యేక స్థానం ఉన్నదని అన్నారు .త్యాగ గుణాన్ని ప్రబోధించే బక్రీద్ ను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అల్లాపై విశ్వాసంతో త్యాగానికి సిద్ధపడ్డ తండ్రి కొడుకులైనా హజరత్ ,ఇబ్రహీం ,ఇస్మాయిల్ లజీవిత చరిత్ర సజీవ సాక్ష్యంగా నిలుస్తుందని అన్నారు .దానధర్మాలు చేస్తూ పేదవారికి అండగా నిలబడ మే బక్రీద్ పండగ గొప్పస్ఫూర్తి అని అన్నారు. ప్రజల్లో స్వార్థం, రాగద్వేషాలు ఉండకూడదని మానవుల్లో త్యాగ రీతిని పెంచడమే బక్రీద్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. అనంతరం బక్రీద్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువాడి కృష్ణారావు ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలుపుతూ ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## పూర్వ విదార్థుల అపూర్వ సమ్మెళనం..

**సూర్య, కోరుట్ల టౌన్**

పట్టణంలోని డిగ్రీ కళాశాలలో చదివిన 2003-2006 డిగ్రీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు అప్పోర్వ సమ్మెళనం సోమవారం నిర్వహించారు. ఆనాటి ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటలాడుతూ...పాటలుపాడుతూ ఉల్లాసంగా గడిపారు. అనంతరంలో తమ బాల్యంలో జరిగిన ఆ పాతమధురాలను నెమరేసుకున్నారు. ఈ కార్యక్రమంలో 2003-2006 డిగ్రీ విద్యార్థులు,ఉపాధ్యాయులు ప్రస్తుత ప్రిన్సిపల్ నీలి వాసవి, వైస్ ప్రిన్సిపల్ బూర్ల నరేష్,అధ్యాపకులు చంద్రశేఖర్, క్యాతం వెంకన్న,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## తమ్ముడు దాడిలో అన్న మృతి

**సూర్య- కోరుట్ల**



అన్నదమ్ముల మధ్య ఆస్తితగాలతో అన్న మృతి చెందిన సంఘటన కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట గ్రామంలో ఆదివారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన కోటే రాజేష్, కోటే రాకేష్ అన్నదమ్ముల మధ్యన ఆదివారం రాత్రి ఆస్తి తగాదాలు మొదలయ్యాయి. ఈ గొడవలో అన్న రాజేష్ పై తండ్రి ,తమ్ముడు కలిసి సుత్తి, కత్తితో దాడి చేయడంతో రాజేష్ కు తలపై, కడుపులో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో రాజేష్ ను హుటాహుటిన కోరుట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు చికిత్స చేసినా అనంతరం పరిస్థితి విషమించడంతో జిల్లా ఆసుపత్రికి తరలించారు. జగిత్యాల జిల్లా ఆసుపత్రి నుంచి సోమవారం ఉదయం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాకేష్ పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

**సూర్య ఎండపల్లి**

మండలంలోని గుల్లకోట, అంబారిపేట, గొడిషేలపేట, పాతగుడూర్ గ్రామాలలోని బక్రీద్ (ఈద్-ఉల్-అదా) పండుగ సందర్భంగా ముస్లీం సోదరులు ఈద్గాల వద్ద ఘనంగా సముహిక ప్రార్థన (నమాజ్) నిర్వహించి. ఈద్గాల వద్ద ఇమామ్ చే దివ్య ఖురాన్ గ్రంధంను పఠనం చేయించి, మహ్మద్ ప్రవక్త బోధనాలే ఆదర్శంగా సర్వలోక శాంతి చేకురేలా సమైక్యతతో సన్మార్గంలో జీవనం కొనసాగాలని, ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుని, దాన ధర్మాలు, ఖుర్బానీ పంచి వేడుకలు జరుపుకున్నట్లు ఉమ్మడి మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమామ్, మౌజాన్, సదర్, ముస్లీం మతపెద్దలు మహ్మద్ సలీం, ఫకీరోద్దిన్, రఫీ, అనీఫ్, అల్లీ సాబ్, రహీం, అబ్దుల్లా, అలీం, అబ్బాస్, దస్తగిరి, అంకూస్, హఫీజ్, తాజ్, అప్సర్, ప్యార్ మియా, నజీర్, సాదుల్లా, ముస్తఫా, సాదిక్, హైదర్, నసీరోద్దిన్, షఫీ తదితరులు పాల్గొన్నారు.



## హర్యానగవర్నర్ ను కలిసిన కౌన్సిలర్ పెండెం గణేష్

**సూర్య- కోరుట్ల**



హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయను కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ సోమవారం హర్యానా రాజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి గవర్నర్ ను శాలువాలతో సత్కరించారు. అనంతరం గవర్నర్ దత్తాత్రేయ పెండెం గణేష్ ను శాలువాతో సత్కరించి శ్రీకృష్ణుడి ప్రతిమ గల జ్ఞాపికను గణేష్ కు అందజేశారు.

## అన్నదానం నిర్వహించిన ఎస్ఐ

**సూర్య మల్లాపూర్**



మండల కేంద్రంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ కనక సోమేశ్వర స్వామి ఆల యంలో ఎస్ఐ కిరణ్ కుమార్ పావని దంపతులు సోమవారం ప్రత్యేక పూజ లు జరిపారు. కోరిన కోర్కెలు తీర్చే కనక సోమేశ్వర స్వామి కొండ క్రింద భక్తులకు మహా అన్నదానం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో భక్తుల సౌకర్యార్థం ప్రతీ సోమవారం దాతలు, ఆలయ కమిటీ అన్నదానం నిర్వహించడం అభినందనీయం అన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ కరాటే దినోత్సవం..

**సూర్య మెట్‌పల్లి:-**

అంతర్జాతీయ కరాటే దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సమావేశ మందిరం ఆవరణలో అవినాష్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులు సోమవారం అంతర్జాతీయ కరాటే దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు కేక్ కట్ చేశారు. కరాటే మాస్టర్ అవినాష్ విద్యార్థులకు పలు మెలుకువలను అందించారు. అనంతరం కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బెల్ట్ లు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ని కలిసిన జిల్లా వైద్యాధికారి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సమియోద్దీన్ సోమవారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ఎమ్మెల్సీకి పూల బొకే అందించగా జీవన్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత ను కలవగా వారు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## స్పెషల్ కోడి...యజమాని చెప్పింది చేస్తుంది

### - జగిత్యాల జిల్లాలో వింత

**సూర్య జగిత్యాల**



మనుషులు చెప్పినట్టు వినే జంతువులు, పక్షులను ఇప్పటివరకు చూశాం కాని ఓ కోడి తన యజమాని చెప్పినట్టు వింటూ, చెప్పింది చేస్తూ అందరిని ఆశ్చ ర్యానికి గురి చేస్తుంది. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మల్లారెడ్డి కడక్ నాథ్ కోళ్లను పెంచుతుంటాడు. అందులో ఒక కోడి తన యజమాని మల్లారెడ్డి తో సన్నిహితంగా మేధు లుతుంది. తన యజమాని పైకి ఎక్కి కూర్చోవడమే కాకుండా మల్లారెడ్డి ముందుకు నడవమంటే ముందుకి, వెనక్కు నడవమంటే వెనక్కి నడుస్తూ చూపరులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. కోడి విషయం తెలుసుకున్న ప్రజలు కోడిని చూడటానికి తరలి వస్తున్నట్టు మల్లారెడ్డి తెలిపారు.

# భద్రత తో కూడిన ఉత్పతిని సాధించాలి

**-ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



భద్రత తో కూడిన ఉత్పతిని సాధించాలని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. ఆర్జీ-3 ఏరియాలోని గనులకు సంబంధించి భద్రత ,బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా పై ఆర్జీ-3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకరరావు సోమవారం జిఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఓసిపి -1, ఓసిపి -2 ఉపరితల గనుల ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, ఓ.బీ(మట్టి వెలికితీత) లక్ష్యాల అంశాలపై చర్చించారు. ఆర్జీ -3 ఏరియా వివిధ విభాగాల పనితీరును విశ్లేషించారు. ఈ సందర్భంగా వివిధ గనుల, విభాగాల అధికారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, లక్ష్యాలను భద్రతతో సాధించాలని, అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకొని తగిన చర్యలను చేపట్టాలని అన్నారు. ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి అందరూ కలిసి కట్టుగా పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అలాగే ఉపరితల గనులలో వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఉత్పత్తికి అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ గా భాద్యతలను చేపట్టి ఒక సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా సహాయ , సహకారాలు అందించిన వివిధ గనుల, విభాగాల అధిపతులకు, అధికారులకు, కార్మిక సంఘాల నాయకులకు, ఉద్యోగులకు, ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు, పరిసర ప్రాంతాల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఎస్వోటు జీఎం గుంజపడుగు రఘుపతి, ప్రాజెక్ట్ అధికారులు నలజాల రాధాకృష్ణ, నూక రమేష్, కుర్మా రాజేందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్.వెంకట రమణ, ఐఈడీ డీజీఎం కాళెపు చంద్ర శేఖర్, ఫారెస్ట్ డిజిఎం బానోత్ కర్ణ నాయక్, సివిల్ డీజీఎం పద్మ రాజు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, సి.హెచ్.పి. డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు , ప్రాజెక్ట్ ఇంజనీర్ లు ఆర్.శ్రీనివాస్, ఎం.నాగరాజు తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

**- ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



త్యాగానికి ప్రతీక గా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ జరుపుకుంటారని ఎమ్మెల్యే విజయరామనరావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని చందపల్లి సమీపంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులను కలిసి అలాయ్ భలాయ్ చేసిన ఎమ్మెల్యే వారికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ తమకు కలిగిన దాంట్లో ఎంతో కొంత ఇతరులకు పంచడమే దాతృత్వ స్వభావమని బక్రీద్ పండుగ ద్వారా మానవజాతి నేర్చుకోవాలనన్నారు. బక్రీద్ పండుగను నిజమైన స్ఫూర్తితో జరుపుకోవడం వల్ల సమాజంలో శాంతి, సామరస్యం, కరుణ, ఐక్యత నెలకొంటాయని ఆకాంక్షించారు. అనంతరం పెద్దపల్లి నియోజకవర్గ మైనారిటీ ప్రజలకు మరియు తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ ఆశీస్సులతో ప్రజల సుభిక్షంగా ఉండాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



భక్త మార్కండేయుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని శ్రీ హనుమాన్,భక్త మార్కండేయ ఆలయ ప్రథమ వార్షికోత్సవం వేడుకలు పద్మశాలి కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, స్వస్తి పుణ్యాహావ చనం, నవగ్రహారాధన, రుద్రహోమం, అభిషేకాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం వేళలో ఉత్సవమూర్తులతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు . ఈ పూజ వేడుకల్లో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఎంపీపీ నూనెటి సంపత్, జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,మాజీ ఎంపిపి గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంకసదయ్య లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు వేద పండితులు దత్తు శర్మ, మహేష్ శర్మలు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం అతిథులను పూర్ణకుంభంతో స్వాగతం పలికి, కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సబ్బని రాజమల్లు, జిల్లా ప్రచార కార్యదర్శి ఒడ్నాల శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షులు గోలి సుధాకర్, మాజీ సర్పంచ్ ఆడేపు శ్రీదేవి రాజు, కూనారం సింగిల్ విండో చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, కమిటీ సభ్యులు గోలి రమణయ్య, చేరాల శంకరయ్య, ఆడేపు శ్రీనివాస్,ఓడ్నాల రాజయ్య, గోలి రంగయ్య, ఓడ్నాల రమేష్, గోలి శ్రీకాంత్, బైరి కుమార్ ,గోలి శ్రీకాంత్, రాజు, శ్రీనివాస్, సంతోష్ ,రాజకుమార్, రమణయ్య ,సంపత్ ,శ్రీనివాస్, తోపాటు కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు గార్జన వీణ సదయ్య, నాయకులు బంగారు రమేష్, మాదాసు సతీష్ ,అల్లం దేవేందర్, రానవీర శ్రీనివాస్, క్రాంతి, ఎల్లేష్ ,సురేష్, రాజు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని సెంటినరీ కాలనీ సమీపంలో గల 50 మెగావాట్ల సోలార్ ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ప్రభుత్వ జీవో ప్రకారం యాజమాన్యం వేతనాలు చెల్లించాల ని రామగిరి మండల ఐఎన్టియుసి అధ్యక్షుడు ఉడుత శంకర్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం సోలార్ ప్లాంట్ లో పనిచేస్తున్న కార్మికులు తమకు జీవో ప్రకారం వేతనాలు, సమయానికి సరైన జీతాలు ఇవ్వాలని ప్లాంట్ గేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. వారికి మద్దతుగా ఆయన పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడారు. కార్మికులకు వేతనాలు సకాలంలో ఇవ్వడం లేదన్నారు. వెంటనే జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని లేని పక్షం లో తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు.

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి, కమాన్ పూర్ మండలాల్లో సోమవారం ఈద్-ఉల్-జుహా( బక్రీద్) పండుగ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీ, బేగంపేట, కమాన్ పూర్ మండల కేంద్రంతో పాటు గుండారం, జూలపల్లి, పేరపల్లి తదితర గ్రామాల్లోని ముస్లింలు మండల కేంద్రంలోని ఈద్గా కు వెళ్లి నమాజ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత గురువు షోయబ్ ఆలం బక్రీద్ విశిష్టతను ముస్లిం సోదరులకు వివరించారు. నమాజ్ అనంతరం చిన్న పెద్ద తారతమ్యం లేకుండా బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అలాగే తమ తమ ఇండ్లలో తీపి వంటకాలు చేసుకొని పండుగ చేసుకున్నారు. ఈ వేడుకల్లో రఫీక్ అహ్మద్ ఖాన్ ఇంతియాజ్ ముస్తాక్ రఫీక్ హబీబ్ (108)షౌకత్ ఖాన్ ముఖిద్ సెట్ మథిన్ ఖాన్ లల్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ పార్టీల నాయకులు వైనాల రాజు ఇనగంటి రామారావు కిషన్ రెడ్డి నల్లవెల్లి శంకర్ పెండ్యాల రాజు అంబేద్కర్ సంఘం నాయకుడు ఇరుగు రాళ్ల శ్రీనివాస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా రామగిరి ఎస్సై కాత్రేపు సందీప్ కుమార్, కమాన్ పూర్ ఎస్సై మామిడాల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## చిన్నారిపై అత్యాచారం చేసిన దుండగున్ని కఠినంగా శిక్షించాలి

**-బి ఎస్ పి నియోజకవర్గ ఇంఛార్జి జనగామ రవికుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో ఆరెండ్ల బాలికను కిడ్నాప్ చేసి తీసుకెళ్లి హత్య చారం చేసిన దుండగున్ని కఠినంగా శిక్షించాలని బి ఎస్ పి మంథని నియోజకవర్గ ఇంఛార్జి జనగామ రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం కు చెందిన ఎలకరి మహేష్-సారక్క అనే దంపతులకు పుట్టిన కూతురు సహస్ర(6సంవత్సరాలు)కాట్నపల్లి రైస్ మిల్లు లో పని చేస్తున్న బలరాం అనే వ్యక్తి సహస్ర ను కిడ్నాప్ చేసి చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి హత్య చేయడం జరిగిందని, ఇలాంటి క్రూర మానవ మృగాని వెంటనే పోలీసులు అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షించాలని బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ డిమాండ్ చేశారు. అలాగే హత్యకు గురి అయిన కుటుంబంకు యాభై లక్షల రూపాయలు రైస్ మిల్లు ఓనర్ ఇచ్చి ఆ కుటుంబంను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎందుకంటే ఎక్కడి నుంచో లేబర్ ను తీసుకొని వచ్చి రైస్ మిల్లు లో పని చేపించుకుంటున్నారని, కాబట్టి ఆ కుటుంబం పూర్తి బాధ్యత రైస్ మిల్లు ఓనర్ తీసుకొని ఆ కుటుంబంను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఏసిపి గజ్జి కృష్ణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



బక్రీద్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులు ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యుల సమక్షంలో ఆనందంగా జరుపుకోవాలని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ తెలిపారు. సోమవారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులకు సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులతో కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటారన్నారు. భక్తి భావం,కరుణ,సహనాన్ని బక్రీద్ చాటి చెబుతుందని త్యాగానికి ప్రతీకగా ఈ బక్రీద్ పండుగను జరుపుకుంటారని మహ్మద్ ప్రవక్త బోధనలు,విధానాలు అందరికీ అనుసరణీయమని తెలిపారు. పెద్దపల్లి సిఐ కృష్ణ, ఎస్సై లక్ష్మీనారాయణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సేవకు దక్కిన అరుదైన గౌరవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా మిత్ర అవార్డు అందుకున్న మహమ్మద్ యూసుఫ్ (లల్లు)ను సోమవారం ఘనంగా సన్మానించారు. కమాన్పూర్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ యూసుఫ్ యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గా పనిచేస్తూ తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు కి విధేయుడిగా ఉంటూ, నిరంతరం ప్రజా సేవ చేస్తూ శ్రీపాద ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లడంలో తన వంతు పాత్ర పోషిస్తున్నాడు. సేవను గుర్తించి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక స్వచ్ఛంద సేవకులు డాక్టర్ దేవి లక్ష్మీ నర్సయ్య ఆధ్వర్యంలో బూస లక్ష్మయ్య, ట్రస్ట్ చైర్మన్ బూస ప్రదీప్, ట్రెజరర్ గుమ్మడి రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లోని రాజాపూర్ గ్రామంలో 2005-2006 సంవత్స రానికి పదో తరగ తి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను చాలా సంవత్సరాల తర్వాత కలిసిన సందర్భంగా ఒకరినొ కరు పలకరించుకుంటు భావోద్వేదా నికి గురైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకరికి ఒకరు పలకరించుకుంటు చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్,శ్వేతా,స్వప్న,సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కస్తూరిబా బాలికల పాఠశాలను పట్టించుకోండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం పన్నూర్ గ్రామంలోని కస్తూరిబా బాలికల పాఠశాలను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ పట్టించుకోవాలని మండల బీజేపీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ కోరారు. నూతనంగా నిర్మించిన కస్తూరిబా బాలికల పాఠశాలను అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ పరిశీలించారు. మూడున్నర కోట్లతో నిర్మాణం చేపట్టి సంవత్సర కాలంగా వృధాగా పడి ఉందని, పట్టించుకునే అధికారులు, ప్రజాప్రతినిధులు లేరని అన్నారు. ప్రస్తుతం ఉన్న రామగిరి మండలంలో కస్తూరిబా పాఠశాల సింగరేణి కంపెనీ వారి పాఠశాలలో గత నాలుగు సంవత్సరాలుగా ఉంటుంది, అక్కడ పిల్లలకు కనీస మౌలిక సౌకర్యాలు లేకున్నా అమ్మాయిలు ఇబ్బంది పడుతూ చదువుచున్నారని, కేంద్ర



ప్రభుత్వం సర్వ శిక్ష అభియాన్ కింద రామగిరి మండల పాఠశాలకు నూతన భవనం కింద మూడున్నర కోట్లు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి నూతన భవనం నిర్మించి సంవత్సర మైనా కూడా దీనిని పట్టించుకునే నాయకులు, అధికారులు లేరన్నారు. 200 నుంచి 300 బాలికల చదువు కోసం నిర్మించిన ఈ భవనం పన్నూరు గ్రామంలో వృధాగా ఉందని, ఒక పక్క కస్తూరిబా లో అనేకమైన సమస్యలతో ఆడపిల్లలు ఇబ్బందులకు పడుతుంటే అధికారులు, ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కస్తూరిబా పాఠశాలను తొందరగా ప్రారంభించాలని కలెక్టర్ ని కోరారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ యొక్క నూతన భవనాన్ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సెంటనరీ కాలనీ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, ధీరజ్,కందుల రాము, శివ, నాగరాజు, అనిల్ పాల్గొన్నారు.

## మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదు

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



జనాభాలో సగానికి పైగా ఉన్న మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, వారి శక్తి తక్కువ అంచనా వేయలేమని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్ లో తపస్వి డాన్స్ అకాడమి ఆధ్వర్యంలో గ్లోబల్ డివోషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ కోసం 1008 మంది మహిళలచే సామూహిక గోవింద నామాలతో కోలాట మహా నృత్య ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1008 మంది మహిళలచే కోలాట మహా నృత్య ప్రదర్శన జరపడం, బుక్ ఆఫ్ డివోషనల్ రికార్డు పొందడం హుజురాబాద్ కు గర్వకారణం అని అన్నారు. ఈ మహోన్నత కార్యక్రమానికి డాన్స్ అకాడమీ డాన్స్ మాస్టర్ చిలమకూరి శ్వేత పూను కోవడం అభినందనీయమని అన్నారు. డివోషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ నమోదు చేయడానికి వచ్చిన గిన్నిస్ బుక్ లో పేరు నమోదు కాబడిన శాంతి కృష్ణ ముందుకు రావడం గొప్ప కారణమని అన్నారు. ఇంతమంది మహిళలు ఒకే వేదికపై గోవింద నామ స్మరణ చేయడం, దానిపై కోలాట మహా నృత్య ప్రదర్శన జరపడం హుజురాబాద్ కు గర్వకారణంగా తాను భావిస్తున్నట్లు అన్నారు. మహిళలకు ఎలాంటి అవసరం ఉన్నా తాను అన్నలాగా.... తమ్ముడిలాగా..... కొడుకు లాగా..... అండగా ఉంటానని అన్నారు. గ్లోబల్ డివోషనల్ రికార్డు కోసం పాలుపంచుకున్న వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, క్యాస చక్రధర్, విష్ణుదాస్ గోపాల్ రావు, గందె శ్రీనివాస్, నార్ల రాజేందర్, వేద పండితులు నందకిషోరాచార్యులు, శ్రీధర్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

**గోపాల్ రావుకు పురస్కారం అందించిన ఎమ్మెల్యే.....**

హుజురాబాద్ పట్టణానికి చెందిన కళా రవళి సోషియో కల్చరల్ అకాడమీ అధ్యక్షులు, జాతీయ సినీ రంగస్థలం గాయకులు విష్ణుదాసు గోపాల్ రావుకు హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి గ్లోబల్ డివోషనల్ రికార్డు అవార్డును అందజేశారు. మధువని గార్డెన్ లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డు అందజేశారు. గోపాల్ రావు కళా రంగానికి చేస్తున్న సేవలు గొప్పనైనవని, అలాంటి వారికి అవార్డులు రావడం సంతోషకరమని అన్నారు. కళా రంగానికి గోపాల్ రావు మరింత సేవలు చేయాలని ఆయన కోరారు.

## స్ఫూర్తి పురస్కారాలకు ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు వైద్యుల మధు ధర్మారెడ్డి మరియు అధ్యక్షుడు చదువు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో స్ఫూర్తి అవార్డుల కు కోల్ బెల్ట్ నుంచి పలువురు ఎంపికైనట్లు వారి తెలిపారు. 31 వార్షికోత్సవ సభ ఈనెల 26న మధ్యాహ్నం రెండు గంటలకు హైదరాబాద్ రవీంద్రభారతిలో జరగనుంది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఐటీ శాఖ మాత్యులు శ్రీధర్ బాబు . విశిష్ట అతిథులుగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్. చెన్నూరు శాసనసభ్యులు జి వివేక్ వెంకటస్వామి పాల్గొని అవార్డులు పంపిణీ అలాగే వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను బహుకరిస్తారు....( విద్యా రంగం )డాక్టర్ రవికుమార్ నాగండ్ల, (వ్యాపార రంగం) కోట కుమార్ కేకే క్యాపిటల్స్ అండ్ డెవలపర్స్ చైర్మన్, (పోలీసు వృత్తి) కే. నారాయణ బాబు సబ్ ఇన్స్పెక్టర్, పసుల రవికుమార్ (ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్), డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య (సామాజిక సేవ రంగం) ఎంపిక కావడం జరిగింది. వీరు ఈ నెల 26న అవార్డులు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఉద్యోగుల ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి జిల్లాలో మెరుగైన సమాజ నిర్మాణం కోసం, మహానీయుల ఆశయ సాధన కోసం, మరియు లోక హితం కోసం మన ఊరు ౧-మన జ్యోతి ౧-మన ఉద్యోగుల ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించటం జరుగుతుంది,ఇట్టి కార్యక్రమం లోఉద్యోగ రిత్యా విభిన్న ప్రాంతాల లో స్థిరపడిన. గ్రామ సమస్త ఉద్యోగులు సొసైటీ ఆహ్వానాన్ని మన్నించి సకాలంలో హాజరై మన ఊరు మన జ్యోతి మన ఉద్యోగుల ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు గౌరవ లింగమల్ల శంకర్ నేషన్ కమిటీ నాయకురాలు వేముల జ్యోతి , జోనల్ అధ్యక్షులు రాజన్న ,నిమ్మనపల్లి గ్రామ సొసైటీ అనుబంధ శాఖల అధికారులు కాంపెల్లి నంబన్న, గొడిసెల కొమురయ్య,, సొసైటీ సానుభూతి పరులు ఈర్ల రవి ,ఈర్ల స్వామి,లింగమల్ల శివధరహాస్ లు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 సింగరేణి క్రీడాకారుల ఔదార్యం

**-పేదింటి యువతి పెళ్ళికి ఆర్థిక సాయం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ క్రీడాకారులు పేదింటి అమ్మాయి పెళ్లికి తమవంతుగా ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఇచ్చుటలో ఉన్న హాయి వేరెచ్చటను లేదని ఒక కవి అన్నట్లు, అవసరమైన వారికి సహాయం చేసినప్పుడు వారి కళ్ళల్లో కనపడే ఆనందమే వేరని విశ్రాంత సింగరేణి సీనియర్ క్రీడాకారుడు, కళాకారుడు చంద్రపాల్ అన్నారు. తమకు ఏళ్ల తరబడి క్రీడా సేవలందించిన గోదావరిఖని సింగరేణి స్టేడియం గ్రౌండ్ బాయ్ ఇంతియాజ్ కూతురు వివాహానికి ఆర్జీ-3, ఏపీఏ ఏరియాకు చెందిన క్రీడాకారులు జమ చేసిన రూ. 31,200/- లను సోమవారం స్థానిక తిలక్ నగర్ లోని ఇంతియాజ్ ఇంటికి వెళ్ళి, పెళ్ళి కుమార్తె నేహా కుటుంబ సభ్యులకు విశ్రాంత సీనియర్ క్రీడాకారులు చంద్రపాల్, శేషగిరి, సమన్వయకర్త అల్లం రమేష్ చేతుల మీదుగా అందజేశారు. వారికి ఇంతియాజ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వేముగంటీ రామారావు మృతి

**- యువతకు విద్యార్థి లోకానికి తీరని లోటు**

**- యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు**

**సూర్య, చొప్పదండి**



భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల క్రీడా మంత్రిత్వ శాఖలో అంతర్భాగమైనటువంటి నెహ్రూ కేంద్ర సంఘటన్ కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ గా, నెహ్రూ యువ కేంద్ర రీజినల్ డైరెక్టర్ గా యువజన సంఘాల బలోపేతానికి కృషి చేసినటువంటి గొప్ప ధీశాలి, నవోదయ విద్యాసంస్థల జాయింట్ డైరెక్టర్ గా ఎంతోమంది యువతీ యువకులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దిన వేముగంటి రామారావు మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలులో యువజన సంఘాల భాగస్వామం కల్పించడంలో రామారావు ముఖ్య పాత్ర వహించారని గుర్తు చేశారు.అయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

## బదిలీపై వెళ్తున్న ఏఎస్సైకి సన్మానం

**సూర్య కోనరావుపేట**



వృత్తి పట్ల బాధ్యత అంకిత భావం ఉన్నతాధికారుల పట్ల విధేయత కలిగి ఉన్నటువంటి ఉద్యోగులు ఏ ప్రదేశంలో విధులు నిర్వహించిన సంతృప్తికరమైన జీవితం గడుపుతారని కోనరావుపేట ఎస్సై ఆంజనేయులు పేర్కొన్నారు. కోనరావుపేటలో ఏఎస్ఐగా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు నిర్వర్తించి గంభీరావుపేటకు సోమవారం బదిలీ అయిన సందర్భంగా ఎస్సై, పోలీసు సిబ్బంది తో కలిసి ఆయనను శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని తాము ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. కాలానుగుణంగా ఎన్నో మార్పులు సమాజంలో వస్తున్నాయని సమయాన్ని సందర్భాన్ని బట్టి విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఏఎస్సై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ .... తన విధి నిర్వహణలో తనకు సహకరించినటువంటి సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ అంజయ్య, రాజమౌళి, కానిస్టేబుల్స్ శ్రీకర్,జగన్,రాజశేఖర్, హోంగార్డు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వలస కూలీల భద్రత యజమానులదే

**- ఏసీపీ గజ్జి కృష్ణ**

**సూర్య సుల్తానాబాద్**



పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వలస కూలీల భద్రత రైస్ మిల్స్, ఇటుక బట్టి యజమానులదే అని పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ సీఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోని 120 రైస్ మిల్లుల, 23 ఇటుక బట్టీల అసోసియేషన్ సభ్యులతో పట్టణం లోని నరహరి ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఏసీపీ కృష్ణ మాట్లాడుతూ ప్రతి రైస్ మిల్, ఇటుక బట్టీల ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఇతర ప్రాంతాల నుండి కూలీలను తీసుకువచ్చినప్పుడు వారి వివరాలు నమోదు చేసి సంబంధిత శాఖకు తెలపాలని, మగ కూలీలు, ఆడ కూలీలకు వేరువేరుగా నివాస ప్రాంతాలను ఏర్పాటు చేయాలని, కుటుంబ సభ్యులతో ఉన్న కూలీలకు వేరుగా నివాస ప్రాంతాలు ఏర్పాటు చేయాలని అన్నారు. సెక్యూరిటీ గార్డ్స్ ఏర్పాటు చేసుకొని రిజిస్టర్ లో వచ్చి పోయే వారి వివరాలు పూర్తిగా నమోదు చేయాలని , కూలీలతో వెట్టిచాకిరి చేయించ వద్దని, కార్మిక చట్టాలు ఖచ్చితంగా పాటించాలన్నారు. కూలీలకు త్రాగునీరు, వసతి, కనీస సౌకర్యాలు తప్పకుండా కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రవణ్ కుమార్, రైస్ మిల్, ఇటుక బట్టీల యజమానులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అల్లా పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలి

**- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే :ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో సోమవారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని బక్రీద్ వేడుకల్లో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో హిందూ- ముస్లిం భాయి..భాయి లాగా ఉండి శాంతిని నెలకొల్పే విధంగా ఉండాలని,దేవుని పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని,బక్రీద్ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## జూలపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి ముదిరాజ్ కుల బాంధవులు పోచమ్మ తల్లికి బోనాలతో మొక్కులు చెల్లించారు. జూలపల్లి లోని మల్లిఖార్జున నగర్లో గల పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ముదిరాజ్ కులాబాందవులు ఇంటింటి నుండి బోనాలతో మహిళలు డీజే సౌండ్ మోటాలతో, డప్పు చప్పుల్ల మధ్య పోచమ్మ తల్లి ఆలయం వరకు ఉత్సవ వేడుక నిర్వహించారు. అనంతరం పోచమ్మ తల్లికి బోనాలలోని నైవేద్యం సమర్పించారు. ముదిరాజ్ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

**సూర్య కోనరావుపేట**

మండల వ్యాప్తంగా బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లిం మైనారిటీ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. నిమ్మపల్లి ,బావుసాయి పేట ,చాంద్ నగర్,కొలనూర్, సుద్దాల,ధర్మారం, తదితర గ్రామాల్లో పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకు న్నారు. ఉదయం ఊరేగింపుగా మసీదులు, ఈద్గా ల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మసీ దులలో ముత్తవల్లీల ప్రత్యేక ప్రార్ధనల అనంతరం ధార్మికో ఉపన్యాసం చేశారు. దైవ ప్రవక్త ఇబ్రహీం



మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకుంటున్నారన్నారు. త్యాగ నిరతి కి బక్రీద్ పండుగ నిదర్శనమని అన్నారు. ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వే షాలకు అతీతంగా మైనారిటీలం దరూ భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుం టున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గు ణం, సేవాగుణం అలవర్చుకోవాలని చెప్పా రు. పండుగ సందర్భంగా ముస్లిం సోదరు లు ఒకరికొ కరు శుభాకాంక్షలు తెలుపుకుం టూ, బంధుమిత్రులతో సం తోషంగా గడిపారు. బక్రీద్ విశిష్టతలో భాగమైన ఖుర్బానీ ని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు.

## బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

– ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య కోనరావుపేట**



బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కోనరావుపేట పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మండలంలోని నిమ్మపల్లి గ్రామానికి చెందిన వికృతి ఎల్లయ్య గౌడ్ ఇటీవల దుబాయ్ లో ఆత్మహత్య చేసుకోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, మాజీ జెడ్పిటిసి గొట్టే రుక్మిణి, జిల్లా కార్యదర్శులు తాళ్ళపల్లి ప్రభాకర్, కచ్చకాయల ఎల్లయ్య, యువజన విభాగం జిల్లా కార్యదర్శి నాగండ్ల భూమేష్, నాయకులు శ్రీనివాస్,సదానందం,సత్యం,అజీమ్,మాల్యాల జాన్సన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివ నామస్మరణతో మార్మోగిన వేములకుర్తి శివాలయం

– ప్రత్యేక అలంకరణలో స్వామి వారు,అమ్మవారు...

– ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న భక్తులు

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో అతి పురాతన మహాదేవుని ఆలయం కోలిచిన వారికి కొంగుబంగారంగా నిలుస్తూ భక్తుల కోరికలు తీరుస్తు ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయానికి ప్రతి సోమవారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.రెండు నెలల నుండి ప్రతి సోమవారం భక్తులు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ఆలయంలోని మూలవిరాట్లకు పంచామృత అభిషేకాలను నిర్వహించి ప్రత్యేక అలంకరణలు చేసి పూజలను నిర్వహించిన అనంతరం అర్చకులు మంత్రరాజం శ్రీనివాస్ చార్యులు ప్రత్యేక హరతులు పడుతున్నారు. సోమవారం దోనికెన మెహన్- పావనీ దంపతులు ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంట పిల్లా జిల్ల చల్లగా చూడాలని స్వామివారిని భక్తులు వేడుకున్నారు.ఈకార్యక్రమంలో అలయ కమిటీ చైర్మన్ బర్మ మల్లయ్య, కమిటీ సభ్యులు రాధరపు దేవదాస్ , శివాలయ భక్త బృందం సభ్యులు ఆరె సుశీల,ఆరె సువర్ణ,దోనికెన పావనీ,దొనికెన లావణ్య,ఆరె రాజమణి కొడాలి అఖిల,పుప్పాల ప్రవళిక,మాలెపు శ్రీలతఆరె నవ్య,లోక సరిత,ఆరె లక్ష్మి,మాలేపు రచన,సెరిసెల శ్రీజ,అక్కపెల్లి లావణ్య,మొగలి రవళిబెలాల అంకిత భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన కృష్ణారావు

**సూర్య, కోరుట్ల టౌన్**



పవిత్ర బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు శు భాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనల అనంతరం ముస్లిం సోదరులను కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం,పట్టణ కౌన్సిలర్లు సంఘ లింగం,ఎంబేరి నాగభూషణం, ఆడెపు మధు నాయకులు ఎంబేరి సత్యనారాయణ,ఖయ్యుమ్, రిజ్వాన్, రియాజ్,ఏ ఆర్ అక్బర్, సైఫుద్దీన్, పసుల కృష్ణ ప్రసాద్,బన్న రాజేష్,మేదరి లక్ష్మణ్, జాగిలం భాస్కర్, ముక్కెర రాజేష్,సదుల వెంకటస్వామి,ఎడ్ల రమేష్, చిట్యాల లక్ష్మీనారాయణ, చిట్యాల అశోక్,రసూల్ తదితరులు ఉన్నారు

## త్యాగానికీ ప్రతీక బక్రీద్

**సూర్య వెల్గటూర్**



త్యాగానికీ మానవసేవకు ప్రతీకైన బక్రీద్ (ఈద్-ఉల్-అదా) పండుగ పర్వదినం సందర్భంగా ముస్లీం సోదరులు ఈద్గాల వద్ద సముహిక ప్రార్ధనలు (నమాజ్)నిర్వహించారు. ఉమ్మడివెల్గటూర్ మండలంలోని గుల్లకోట, శాఖపూర్, జగదేవ్ పేట, అంబారిపేట, గొడిషేలపేట, పాతగుడూర్ గ్రామాలలోని ఈద్గాల వద్ద ఇమామ్ చే దివ్య ఖురాన్ గ్రంధంను పఠనం చేయించి, మహ్మద్ ప్రవక్త బోధనాలే ఆదర్శంగా సర్వలోక శాంతి చేకురేలా సమైక్యతతో సన్మార్గంలో జీవనం కొనసాగాలని ప్రార్ధనలు చేశారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుని, దాన ధర్మాలు, ఖుర్బానీ పంచి వేడుకలు ఘనంగా జరుపుకున్నట్లు ఉమ్మడి మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమామ్, మౌజాన్, సదర్, ముస్లీం మతపెద్దలు మహ్మద్ సలీం, ఫకీరోద్దిన్, రఫీ, అనీఫ్, అల్లీ సాబ్, రహీం, అబ్దుల్లా, అలీం, అబ్బాస్, దస్తగిరి, అంకూస్, హాఫీజ్, తాజ్, అప్సర్, ప్యార్ మియా, నజీర్, సాదుల్లా, ముస్తఫా, సాదిక్, హైదర్, నసీరోద్దిన్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో బక్రీద్ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ముస్లింలు అత్యంత భక్తిలతో జరుపుకునే పవిత్ర పండుగ బక్రీద్ వేడుకలను సిరిసిల్ల పట్టణంలో ఘనంగా నిర్వహించు కున్నారు.పలుచోట్ల దానధర్మాలు చేస్తూ బక్రీదు పర్వదినాన్ని చాటారు. సిరిసిల్లలో ముస్లింలు బక్రీద్ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు.నేటి ఉదయం నుంచి ముస్లింలు కొత్త బట్టలు ధరించి ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం తమ పూర్వీకుల సమాధుల వద్దకు వెళ్లి పూలమాల సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.తమకు తోచిన దానధర్మాలను నిరుపేదలకు అందించారు.ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు

## ఆపదలో ఉన్నవారిని ఆదుకున్న కేకే, పొన్నం,అది శ్రీనివాస్‌లు

**సూర్య ముస్తాబాద్**



పోతుగల్ గ్రామానికి చెందిన పుట్ట చంద్రయ్య మెదడు వాపు వ్యాధితో బాధపడుతు గత పదిహేను రోజులుగా నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడన్న విషయము తెలుసు కున్న ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షులు తోట ధర్మేందర్ వెంటనే స్పందించి కేకే మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగింది.వెంటనే స్పందించి న పొన్నం ప్రభాకర్,అది శ్రీనివాస్ ల సహకారంతో రెండు లక్షల పది వేల రూపాయల ఎల్ఓసి ఇప్పించడం జరిగింది.ఆఫదలో వున్న వారికి వెంటనే సహాయం అందించిన కేకే మహేందర్ రెడ్డి,అది శ్రీనివాస్,పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు బాధిత కుటుంబ సభ్యులు, తోట ధర్మేందర్, జంగా రాజు లు ధన్యవాదాలు తెలిపారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**సూర్య ముస్తాబాద్**



చిప్పలపెల్లి గ్రామములో గుర్తు తెలియని దొంగలు గాడిచేర్ల నరసవ్వ, గాడిచర్ల నరేష్ ఇంట్లో దొంగలు, తాళము పగుల గొట్టి లక్ష ఎనుబైదు వేల రూపాయలు,తులం వెండి, తులం బంగారం, చెవుల కమ్మలు,రెండు తులాల వెండి,చిన్న పిల్లల పట్ట గొలుసులు,నడుము వెండి గొలుసులను ఎత్తుకెళ్లి నారని,బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసినామని ఎస్సై తెలిపారు.

## చందుర్తి లో ఘనంగా బక్రీద్ వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని మరిగడ్డ జోగాపూర్ సనుగుల గ్రామాలలో సోమవారం రోజున బక్రీద్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మసీదులలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఈద్ ముబారక్ అంటూ అలాయ్ బలై తీసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఎట్టి వేడుకలలో కులమతాలకు అతీతంగా ప్రజలు నాయకులు పాల్గొని అలాయి బలాయి తీసుకుంటూ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ జెడ్పిటిసి నాగం కుమార్ సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ చందుర్తి ఎంపీటీసీ పులి రేణుక సత్యం స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ అజీమ్ కొ ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ ముస్లిం నాయకులు సలీం పాషా హైమద్ పాషా అజిత్ పాషా లతో పాటు కాంగ్రెస్ నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ కి చెందిన మోతే రాజు ఐదు క్వింటాళ్ల అక్రమరేషన్ బియ్యాన్ని మొర్రాయిపల్లె నుండి తరలిస్తుండగా అతన్ని పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్టు ఎస్సై తెలిపారు.

## హర్యానా గవర్నర్ ను సన్మానించిన గోపాల్ రెడ్డి

**సూర్య కథలాపూర్**



హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను రాజ్ భవన్ లో సోమవారం బిజెపి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి శాలువతో సన్మానించారు. రాజ్ భవన్‌లో బిజెపి నాయకుల తో గవర్నర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల గుచ్చాం అంది చారు. అనంతరం గవర్నర్ బిజెపి నాయకులకు శ్రీ కృష్ణ ప్రతిమలను బహుకరించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు ఎద్మల వినోద్ రెడ్డి, పెండం గణేష్, సిరిసిల్ల బిజెపి ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున, వేములవాడ ఎంపిపి బండ మల్లేశం యాదవ్, ఓబీసీ మోర్చా సిరిసిల్ల అధ్యక్షుడు వెంకటేష్, రాజ రెడ్డి తదితరులు ఉన్నారు.

# వామ్మో మిషన్ భగీరథ రంగు నీళ్లు

**- నీళ్లు తాగడానికి భయపడుతున్న ప్రజలు పట్టించుకోని అధికారులు**

**- నెలలు గడిచిన శుభ్రపరచని నీళ్ల ట్యాంకుల్**

**- అధికారుల నిర్లక్ష్య వైఖరి పట్టించుకోకపోవడం పట్ల మత్లాబ్ ఏంటి..?**

**- గ్రామంలో సరైన బ్లీచింగ్, దోమల నివారణకు చర్యలు ఏవి ..?**



**సూర్య.చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని వాటర్ ట్యాంక్ లను కొన్ని నెలల నుండి శుభ్రం చెయ్యకా పంచాయతీ అధికారి నిర్లక్ష్యం గా వ్యవహారిస్తున్నాడు. అతనికి పిర్యాదు చేసిన పట్టింపు లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వివరాలలోకి వెళితే గ్రామంలో సుమారు 600 కుటుంబాలకు సరఫరా చేస్తున్న మూడు వాటర్ ట్యాంక్ లను శుభ్రం చెయ్యక పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఒక వాటర్ ట్యాంక్ పరిమాణం 9,000వేల లీటర్లు, మరొక వాటర్ ట్యాంకు పరిమాణం12,000 లీటర్లు వరకు ఉంటుంది. ఈ వాటర్ ట్యాంకులను నెలకు మూడుసార్లు శుభ్రం చేయవలసి ఉంటుంది వాటర్ ట్యాంక్ శుభ్రపరస వలసిన తేదీలు 1,11, 21 తేదీలలో ఈ వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలని జిల్లా అధికారులు ఈ తేదీలను నిర్ణయించారు, మిషన్ భగీరథ నీళ్లు ఎన్నో కిలోమీటర్ల దూరం నుండి గ్రామానికి రావాలి మార్గమధ్యలో ఏమైనా పైప్ లైన్ పగలడం గేటు వాల్స్ లీక్ అయినవి ఉన్నట్లయితే వాటి నుండి లీక్ అయిన నీళ్లు తిరిగి అదే పైపులోకి వెళ్లడంతో నీరు కలుషితమై అదే పైపు గుండా ట్యాంక్ లోకి వెళుతుంది ఆ మిషన్ భగీరథ నీళ్లు కలుషితమై నీళ్ల రంగు మారి ఇళ్లల్లోకి చేరుతున్నాయి, ఈ మిషన్ భగీరథ వాటర్ లో సరైన బ్లీచింగ్ పౌడర్ వాడకపోవడంతో చిన్నచిన్న నీటి పురుగులు కూడా వస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు, ఇప్పటికైనా నెలకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రపరచి శుభ్రమైన నీరును అందించాలని కోరుతున్నారు , అలాగే గ్రామంలో సరైన టైం కు బ్లీచింగ్, దోమల నివారణకు దోమల పోగ చెయ్యక చాలా రోజులవుతుందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మేము సరైన టైముకు ఇంటిపన్ను చెల్లిస్తున్నామని అధికారులు కూడా సరైన టైముకు బ్లీచింగ్ దోమలను నివారించే విధంగా గ్రామంలో చర్యలు చేపట్టకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. చాలా రోజుల తరబడి నుండి శుభ్రం చేయకపోవడంతో వాటర్లో చెత్తా చెదారం కూడా రావడం జరుగుతుందని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సమస్యని అతని దృష్టికి తీసుకువెళ్లిన నిర్లక్ష్య సమాధానం చెబుతూ దాట వేస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు జిల్లా అధికారులు స్పందించి గ్రామంలోని ప్రజలు ఎలాంటి రోగాల బారిన పడకుండా ముందే ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు దినిపై స్థానిక ఎంపీవో ప్రదీప్ ను వివరణ కోరగా నీళ్లు కలర్ పచ్చగా ఉండడం పై నుండి సరఫరా లో వస్తున్నాయని వాటర్ క్లోరినేషన్ అయినా నీళ్లు వస్తున్నాయని ట్యాంకు లను ఎప్పటికప్పుడు శు భ్రం చేయిస్తున్నామని గ్రామం లో వర్షాలు పడుతున్న నేపథ్యంలో త్వరలోనే శానిటేషన్ చేయించి ప్రజలు ఎలాంటి రోగాల బారిన పడకుండా చెర్యలు చెప్పడతామణి తెలిపారు.

# యూరప్ పంపిస్తానని నకిలీ ఏజెంట్ మోసం

**- ఏజెంట్ ఇంటి ముందు బాధితుల ఆందోళన - ఆరుగురి వద్ద సుమారు రూ.10 లక్షల కుచ్చు టోపీ**

**- దుబాయ్ పారిపోయిన నకిలీ ఏజెంట్**

**సూర్య కోనరావుపేట**

యూరప్ దేశాలకు పంపిస్తానని మోసం చేసి ఏడుగురు వ్యక్తుల వద్ద సుమారు రూ.10 లక్షల వరకు తీసుకొని ఓ నకిలీ ఏజెంట్ దుబాయ్ పారిపోయాడు. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన చలిమెల అలియాస్ చందనగిరి తిరుపతి అనే నకిలీ ఏజెంట్ యూరప్ దేశాలకు పంపిస్తానని నమ్మ పలికి వారి వద్ద సుమారు 10 లక్షల వరకు తీసుకొని పంపించకుండా ఏడాదిన్నర కాలంగా బాధితులను తిప్పుకుంటూ మోసం చేసి దుబాయ్ వెళ్ళాడు.సోమవారం బాధితులు మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన తాళ్లపల్లి రాజు,వెంగలి దేవయ్య,వెంగలి నవీన్,ఉరడి రాములు, కొలనూరుకు చెందిన బత్తిని రమేష్, నిజామాబాద్ కు చెందిన ఉరడి మధు పిట్టల రవి లు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఏజెంట్ ఇంటిముందు తమ డబ్బులు తమకు వాపస్ ఇవ్వాలని ఆందోళన వ్యక్తం చేశారు.దీంతో తిరుపతి భార్య దుబాయిలో ఉన్న ఏజెంట్ కు ఫోన్ చేయగా యూరప్ వీసా ప్రాసెస్ అవుతుందని ఇంకా సమయం పడుతుందని ఇంకా కొన్ని రోజులు ఆగాలని లేదంటే మీ ఇష్టమున్నది చేసుకోండని దురుసుగా మాట్లాడుతున్నాడని బాధితులు వాపోయారు. దీనిపై జిల్లా ఎస్పీకి పిర్యాదు చేయనున్నట్లు నకిలీ ఏజెంట్ వద్ద నుండి తమ డబ్బులు తమకు ఇప్పించాలని బాధితులు వేడుకుంటున్నారు.



# అపూర్వం.....1008 మహిళలచే కోలాట నృత్యం

## - గ్లోబల్ డివోషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ పొందిన ప్రదర్శన

**సూర్య, హుజురాబాద్**



ఒక్కరు కాదు.... ఇద్దరు కాదు...1008 మంది మహిళలు... ఒకే చోట గోవింద నామాలతో కూడిన కోలాట మహా నృత్య ప్రదర్శన నిర్వహించడం అపురూపం.... అపూర్వం. సాంస్కృతిక ఆధ్యాత్మిక రంగానికి చెందిన ఈ రకం మహిళలు చేసిన ఈ మహ నృత్య కోలాట ప్రదర్శనకు శాంతి కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గ్లోబల్ డివోషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ పొందింది. ఈ కోలాట మహా నృత్య ప్రదర్శనలో అందరూ మహిళలే కావడం విశేషం. హుజురాబాద్ పట్టణంలో మధువని గార్డెన్ లో ఆదివారం తపస్వి డ్యాన్స్ అకాడమీ చేసిన ప్రయత్నానికి డివోషనల్ రికార్డు లభించింది. హుజురాబాద్ పట్టణానికి చెందిన తపస్వి డ్యాన్స్ అకాడమీ డాన్స్ మాస్టర్ చిలమకూరి శ్వేత గ్లోబల్ డివోషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించడం కోసం ఆదివారం హుజురాబాద్ పట్టణ శివారులోని మధువని గార్డెన్ లో 1008 మహిళలచే గోవింద నామాలచే కోలాటం, వృక్ష ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మొదట వేద పండితులు వెంకటేశ్వర స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోవింద నామాలకు 1008 మంది మహిళలు కోలాట మహా నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను బుక్ ఆఫ్ రికార్డులో నమోదు చేయడం కోసం శాంతి కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గిన్నిస్ బుక్ రికార్డు పొందిన సహస్ర మహెూత్సవ సామ్రాట్ శాంతి కృష్ణ పరిశీలించారు. గోవింద నామాల కోలాట మహా నృత్య ప్రదర్శన పూర్తయిన తర్వాత హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా డివోషనల్ రికార్డును డాన్స్ మాస్టర్ శ్వేతకు అందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, జమ్మికుంట చైర్మన్ రాజేశ్వరరావు, గందె శ్రీనివాస్, వేద పండితులు నందకిషోరాచార్యులు, శ్రీధర్ ఆచార్యులు, క్యాస చక్రధర్, నార్ల రాజేందర్, జాతీయ అవార్డు గ్రహీత విష్ణుదాస్ గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.





# బోర్ వేశారు మోటార్ బిగించడం మరిచారు

**- స్పందించిన అధికారులు**

**సూర్య -కోరుట్ల**

సూర్య ఎఫెక్ట్

కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో త్రాగునీటి ఎద్దడినినివారించేందుకు స్టేట్ డెవలప్మెంట్ ఫండింగ్ కింద బోరు వేసి దాదాపు నెల 15 రోజులు అవుతున్న మోటారును ఇప్పటివరకు బిగించడం లేదని సూర్య దినపత్రికలో సోమవారం ప్రచురించడంతో స్పందించిన అధికారులు సోమవారం సాయంత్రం బోరుకు మోటార్ బిగించి గ్రామస్తులకు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారు.



# ఈపి ఆపరేటర్ డ్రైవింగ్ టెస్ట్ కు సర్వం సిద్ధం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో అంతర్గతంగా ఈపీ ఆపరేటర్ల పోస్టుల భర్తీకి డ్రైవింగ్ టెస్ట్ నేటి నుంచి ప్రారంభం కానుంది.క్యాటగిరి-4 కింద 60 ఆపరేటర్ పోస్టులకు 1705 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. మొదట డ్రైవింగ్ టెస్ట్ నిర్వహిస్తారు. రెండు వైపులా అర్ధ చంద్రాకారంలో 24 బ్యారెల్స్(డ్రమ్ములు) ఏర్పాటు చేసి, ముందుకు, వెనుకకు 10 టైర్ల లారీ బ్యారల్స్ కు తాకకుండా నడిపితే ఈ టెస్ట్ కు పాస్ అయినట్లు ప్రకటిస్తారు. దీనికిగాను 60 మార్కులు కేటాయించారు. ఈ నెల 18 నుంచి 21వ తేదీ మధ్య 535 మంది శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో, 18 నుండి 19వ తేదీ వరకు 187 మందికి మందమర్రి సింగరేణి స్టేడియంలో ( బెల్లంపల్లి వారికి), 18 నుంచి 20వ తేదీన 330 మందికి ఆర్జీ -1 జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో, ఈ నెల 18 నుంచి 20 వ తేదీ వరకు 332 మందికి సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో, ఈ నెల 18 నుంచి 19వ తేదీన 158 మందికి ఎల్లందు, మణుగూరు, కొత్తగూడెం వారికి కొత్తగూడెంలో ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో, ఈ నెల 18, 19వ తేదీన 163 మందికి భూపాలపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో డ్రైవింగ్ టెస్ట్ నిర్వహిస్తారు. 30వ తేదీన కొత్తగూడెం ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో తెలుగులో రాత పరీక్ష నిర్వహిస్తారు. దీనికి 25 మార్కులు కేటాయించారు. మైన్స్ నుండి అసెస్మెంట్ రిపోర్ట్ కింద 15 మార్కులు కేటాయించారు. అర్హత సాధించాలంటే వంద మార్కులకు ఓసీలకు 30 శాతం, బీసీలకు 25 శాతం, ఎస్సీ,ఎస్టీలకు 15 శాతం మార్కులు రావాల్సి ఉంటుంది. ఇందులో మెరిట్ సాధించిన వారిని ఎంపిక చేస్తారు .

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న సీనియర్ అడిషనల్ జడ్జి అజయ్ కుమార

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని సోమవారం మేడ్చల్ సీనియర్ అడిషనల్ జడ్జిఅజయ్ కుమార్ జాదవ్ కుటుంబ సమేతంగాదర్శించుకున్నారు వారికి ఆలయ అధికారులు అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య సమరయోధుల సేవలు మరువలేనివి

**సూర్య, సెంటినరీ కాలనీ**

స్వాతంత్ర్య సమరయోధుల సేవలు మరువలేనివని ముస్త్యాల తాజా మాజీ సర్పంచ్ పెద్దపల్లి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య అన్నారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామం లో గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య సమరయోదురాలు రాణి ఝాన్సీ లక్ష్మీబాయి వర్ధంతి నీ ఘనంగా నిర్వహించడం జరిగింది. లావణ్య మాట్లాడుతూ ఉత్తర భారత దేశ రాజ్యమైన ఝాన్సీ అనే రాజ్యానికి రాణి 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొద ్గటి భారత స్వాతంత్ర సమరయోధురాలు ఝాన్సీ లక్ష్మీబాయి అని అన్నారు. బ్రిటిష్



పరిపాలనకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు చేసి గొప్ప మహిళా సమరయోధురాలు అని లావణ్య అన్నారు భారతదేశం జోన్ ఆఫ్ ఆర్క్ గా ఆమె భారత దేశ చరిత్రలో గొప్ప వ్యక్తి గా. నిలిచిపోయింది. ఈ తరం మహిళలు ఝాన్సీ లక్ష్మీ బాయిని ఆదర్శంగా తీసుకోవాలని లావణ్య అన్నారు. భారత స్వతంత్ర సమరయోధులు తిరు మల రామచంద్రా జయంతి ఘనంగా నిర్వహిం చడం జరిగింది. స్వాతంత్ర ఉద్యమంలో, మద్రాస్ ఉద్యమంలో పాల్గొన్నారని, సత్యాగ్రహం ఉద్యమంలో పాల్గొన్నందుకు ఏడాది జైలు శిక్ష అనుభవించారని, సహాయ నిరాకరణ ఉద్యమం లో పాల్గొన్నారని, ఎన్నో ఉద్యమాలు చేసి జైలు జీవితం గడిపిన గొప్ప మహానుభావులు అని లావణ్య అన్నారు. చిలకమర్తి లక్ష్మీనరసింహం వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. భార త స్వతంత్ర ఉద్యమం లో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో వార్తలు రాసిన గొప్ప పాత్రికేయులు కవి రచయిత అని సర్పంచ్ అన్నారు.

## రెండువందల కోట్ల రూపాయల ఖర్చు బ్రిడ్జికి పెట్టి...

# నెహ్రూ విగ్రహానికి డబ్బులు లేకపోవడం బాధకరం

**– జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు**

**కరీంనగర్ మల్యాల సుజిత్ కుమార్**

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ నగర పరిధిలో ఎమ్మెల్యే, మేయర్, ఎంపీలు నగరపాలక సంస్థ అట్టహాసంగా ప్రారంభించిన కేబుల్ బ్రిడ్జి/తీగెల వంతెన కొద్ది నెలలకే పలుమార్లు రిపేర్ కి రావడం, దానికి వాళ్ళు పెట్టిన ఖర్చు దాదాపు రెండువందల కోట్ల రూపాయల ప్రజా ధనం అని తెలియడం చాలా బాధ కలిగించే అంశం అని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కరీంనగర్ మల్యాల సుజిత్ కుమార్ అన్నారు.ఆయన మాట్లాడుతూ అదేదో ప్రపంచ వింత లాగా, లక్షల మందికి లబ్ది చేకూర్చేదిగా ఆ బ్రిడ్జి ప్రారంభం అప్పుడు కోట్ల రూపాయల ఖర్చుతో డాన్స్ షోలు పెట్టి ఎమ్మెల్యే, మేయర్ ప్రజలని మభ్యపెట్టారు కానీ తరువాత బ్రిడ్జి నాణ్యత లోపం పదే పదే బయటపడుతోంది. ఇక నగర నడిబొడ్డున సవరన్ స్ట్రీట్ లో దశాబ్దాలుగా కొలువుతీరిన నెహ్రూ చౌక్ లో పూజ్య పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహాన్ని తొలగించిన



నగరపాలక సంస్థ నాలుగేళ్లుగా ఆయన విగ్రహాన్ని తిరిగి స్థాపించడం లేదు. ఈ మేయర్ రాజకీయాల్లో ఎదిగిందే నెహ్రూ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీలో, కానీ మేయర్ ఎమ్మెల్యే లు బీజేపీ ఎంపీకి భయపడో లేక ఆ విగ్రహానికి అయ్యే బడ్జెట్ చాలా తక్కువ అనో ఆ మహానేత దేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహాన్ని పునః ప్రతిష్ఠించడం లేదు. ఎన్నో మార్లు నగరపాలక సంస్థ కమిషనర్ ని ఈ విషయంలో కలవడం జరిగింది అని అన్నారు.అలాగే గత దశాబ్ది కాలంగా కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో డివిజన్లో విధులు నిర్వర్తిస్తున్న మున్సిపల్ శానిటేషన్ జవాన్లను ఇప్పటివరకు బదిలీలు చేపట్టకుండా గత ప్రభుత్వం లోని పాలకవర్గం వారికి అనుకూలంగా విధులు చేపట్టేలా చూసుకోవడం జరిగింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఇటీవల కొంతమంది రాజకీయ పార్టీల నాయకులు డివిజన్లో వారీగా మున్సిపల్ శానిటేషన్ జవాన్లుగా పనిచేస్తున్న వారిని వేరుక డివిజన్లకు బదిలీ చేపట్టాలని కోరినప్పటికీ ఇట్టి విషయమై నగరపాలక సంస్థ పాలకవర్గ సభ్యులు మరియు కమిషనర్ స్పందించకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఈ బదిలీలు ఎందుకు చేపట్టడంలేదో గల కారణాలను నగర ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉందని డిమాండ్ చేయడం జరుగుతుంది అని అన్నారు.ఉద్దేశపూర్వకంగానే కొన్ని డివిజన్లో మంచినీటి సరఫరా రోడ్ల నిర్మాణం డ్రైనేజీల నిర్మాణంపై నగరపాలక సంస్థ అధికారులు నిర్లక్ష్యం వహించడం జరిగిందని దినపత్రికల్లో వచ్చిన కథనాల ప్రకారం తెలియజేసినప్పటికీ వాటి పరిష్కారం కోసం పాలకవర్గ సభ్యులు అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు సమాజానికి తెలియజేయవలసిన అవసరం ఉందని కోరుతున్నాననీ అన్నారు.

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సీపీ శ్రీనివాస్





**సూర్య-గోదావరిఖని:**

సంతోషం, శాంతి, మంచి ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటూ ముస్లిం సోదరులకు బక్రీద్ (ఈద్ ఉల్ అదా) శుభాకాంక్షలను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని ఫైవింక్లయిన్ ఈద్గా ను సందర్శించి బందోబస్త్ ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ బక్రీద్ త్యాగం, అత్యున్నత భక్తి స్ఫూర్తికి ప్రతీక అని ఇస్లామిక్ విశ్వాసంలో ఇది ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుందని, భాగస్వామ్యం, దాతృత్వం, గౌరవం, అవసరమైన వారికి సహాయం చేయడం వంటి విలువలను సూచిస్తుందని వివరించారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు వెరవకుండా దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలని మానవాళికి గొప్ప సందేశాన్ని బక్రీద్ ఇస్తుందని అన్నారు. మనుషుల్లో తాగ్యనిరతిని వ్యాపింపజేయడమే బక్రీద్ పండుగ ఉద్దేశం అని, ప్రతి ఒక్కరూ స్వార్థం, రాగద్వేషాలను వదిలిపెట్టి, త్యాగగుణం పెంపొందించుకోవాలని సీపీ కోరారు. సీపీ వెంట గోదావరిఖని ఏసిపి మడత రమేష్, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏ.ఇంద్రసేనారెడ్డి, రవీందర్ ఉన్నారు.



## రాష్ట్రంలో విద్యా హక్కును అమలు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రాష్ట్రంలో విద్యాహక్కును అమలు చేయాలని ఎం.ఆర్.పి.ఎస్ జాతీయ కార్యదర్శి కొంద్ర శంకర్ మాదిగ అన్నారు. ఈ మేరకు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో 2004 సంవత్సరం నుంచి 2009 వరకు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ముఖ్య మంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం తుంగలో తొక్కి 2010 లో బిఆర్ఎస్ ప్రభుత్వం కేజీ టు పిజీ ఉచిత విద్యను అందిస్తామని చెప్పి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 11 వేల పాఠశాలలు మూసివేసి పేద బడుగు బలహీన వర్గాలను మోసం చేసి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద వర్గాల పిల్లలను విద్యకు దూరం చేస్తే అన్ని రంగాల్లో వెనుక పడ్డారు అన్నారు. కావున ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను నిరుపేద కుటుంబానికి చెందిన పిల్లలకు కేటాయించాలని కోరారు .ఇటీవల బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం చట్టం విద్యను నిర్వీర్యం చేసేలా ఉన్నది అని ఆవేదన చెందారు. విద్యా హక్కు చట్టాన్ని అమలుకై రాష్ట్ర వ్యాప్తంగా యం ఆర్ పి యస్ పోరాడుతుందని ఈ నెల 19 న బుధవారం రోజున హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో విద్యా హక్కు చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, కావున మండల నియోజకవర్గ రాష్ట్ర నాయకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ విచ్చేస్తున్నారని, ఈ విలేకరుల సమావేశంలో జాతీయ నాయకులు కోంద్ర శంకర్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నూరి బాబు మాదిగ,మంథని నియోజకవర్గం ఇన్చార్జి కొయ్యల మొండి మాదిగ, మండల నాయకులు రాజమల్లు మాదిగ, సమ్మయ్య మాదిగ, కోమురయ్య మాదిగ, శ్రీనివాస్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు ప్రజావాణికి కృషి యూత్ అసోసియేషన్ విజ్ఞప్తి

**సూర్య కరీంనగర్ టౌన్**



రేకుర్తిలోని 18వ డివిజన్ 19వ డివిజన్లలో ఉన్న విద్యుత్తు సమస్యలపై కరీంనగర్ సర్కిల్ విద్యుత్తు ప్రజావాణి కార్యక్రమంలో ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ కి కృషి యూత్ అసోసియేషన్ దరఖాస్తు చేయడం జరిగినది .రేకుర్తిలో విద్యుత్తు సమస్యలు లోల్టేజ్, పాత గత 35 ఏళ్ల కింద వేసిన పోల్స్ ,లైన్లో వాటిని కొత్తవి వేయాలని నూతన డిటిఆర్లను ఏర్పాటు చేయాలని రేకుర్తిలో ఎలాంటి విద్యుత్తు సమస్య లేకుండా చేయాలని విజ్ఞప్తి చేసినాము .ఈ కార్యక్రమంలో కృషి యూత్ ప్రతినిధులు బండారి చంద్రయ్య, దుర్గం లింగమూర్తి, దుర్గం శ్యామ్, బోర్లకుంట రేవంత్, దుర్గం శేఖర్ , కిరణ్ కుమార్ ,దుర్గం సాయి తదితరులు పాల్గొన్నారు.

## వేముగంటి రామారావుకు నివాళి

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్‌లో వేముగంటి రామారావు మరణించగా వారి భౌతిక కాయానికి మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీ వి రామకృష్ణారావు, జెడ్పి వైస్ చైర్మన్ పేరాల గోపాల్ రావు, మాజీ పీఏసిఎస్ చైర్మన్ రాంరెడ్డి పూలమాల వేసి నివాళ్లులు అర్పించినారు. వేముగంటి రామారావు కరీంనగర్ నివాసి, వారు జాయింట్ డైరెక్టర్ నవోదయ స్కూల్స్, ఉత్తరాంచల్ ప్రభుత్వ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సలహాదారులుగా పనిచేసిన్నారు , కరీంనగర్ లో పీజీ సెంటర్ పెట్టడంలో కీలక పాత్ర పోషించారు నవోదయ స్కూల్స్ అభివృద్ధిలో కూడా కీలక పాత్ర పోషించారు.